
మే 2013
రూ. 10/-

# విపుల

విశ్వకథా వేదిక





వాడుకున్న వాళ్లకి
వాడుకున్నంత!



హృదయోల్లాస
ప్రత్యేక సంచిక

వసుంధర

# వాళ్లూ అందమైన వాళ్లే!



మిస్ ఇండియాలు
మిస్ యూనివర్స్‌లే కాదు
వాళ్లూ అందమైన వాళ్లే!

విల్లులా వంగి
వరి చేనును కోసే వాళ్లూ
అందమైన వాళ్లే!

తేయాకు తోటలో
పచ్చని పాటలుగా ప్రవహిస్తూ
మేలిముసుగు వదనాలతో
శోభించే వాళ్లూ
అందమైన వాళ్లే!

కరాలతో కాంక్రీటు మోసి
ఎగిరే ఇటుకలయి
విరామంలో శిశువుకి స్తన్యమయి
స్వేదముత్యాలు పోగేసుకున్న వాళ్లూ
అందమైన వాళ్లే!

కోడి కూసినప్పుడే
బాధ్యతలు మోసి
ఏ అవధానికి తీసిపోని
'కుటుంబ అవధాని'గా మారిన
అతివలూ అందమైన వాళ్లే!

బహుళజాతి కంపెనీ
నిర్వచనం కాదు అందం!
బహుముఖాలుగా ప్రకటితమయ్యేదే
శ్రమైక జీవన సౌందర్యం!!

– ఎం. వీరేశ్వరరావు

## మిస్టరీ!

అసలు మనసు ఎలా ఉంటుంది?
ధవళవర్ణ దంతపెట్టెలానా!
ఇంద్రధనస్సు చుట్టిన గిఫ్ట్‌ప్యాక్‌లానా!
అనూహ్యమైన ఆకాశంలానా!
అంతు తెలియని అగాధంలానా!

ఇన్నిన్ని ఆలోచనలు బావిలోని ఊటలా
ఎలా తన్నుకొస్తున్నాయి?
అపరిమితమైన అనుభూతులు
ఎలా నిక్షిప్తమవుతున్నాయి?

మన వాళ్లని.. పరాయివాళ్లని
గీతగీసి, వేరు చేసే లాజిక్
ఎలా దానికలవడింది?
తప్పొప్పుల తరాజులా జడ్జిమెంట్
ఇచ్చే శక్తి దానికెక్కడిది?

అర్ణవమంత సంతోషాన్ని..
అనంత విషాదాన్నీ
ఎలా దాచుకోగలుగుతోంది!

మనిషి మరణంతో
మనసు చచ్చిపోతుందా?
లేక
గాలిలో కలిసిపోయి
ఆత్మకి మార్గదర్శకమవుతుందా?
ఏదేమైనా మరణంలాగా
మనసూ ఒక ఛేదించాల్సిన మిస్టరీ!

– పి.వి. సుజాతారాయుడు